http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 29 మే 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# ఈ సారి నలుగురికి అవకాశం



కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది.


మంత్రివర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి

కేబినెట్ లో ఆరు పదువులు ఖాళీ ఉండగా.. కొత్తగా నలుగురిని తీసుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్

తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది.

*ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.తెలంగాణ మంత్రివర్గ విస్తరణతోపాటు పీసీసీ నూతన కార్యవర్గం అంశాలను రాహుల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అంతేకాక నాలుగు మంత్రి పదవుల భర్తీకి సంబంధించి ఏడుగురి పేర్లు ప్రయారిటీలో ఉన్నాయని వివరించారని, దానిపై లిస్ట్ కూడా అందజేసినట్లు సమాచారం.*

3లో



## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

- ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్
- మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



- కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయి
- గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు
- పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారు
- కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు
- మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చింది

హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని - మిగతా3లో



## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు

- బద్వేల్-నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.
- బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం
- 3,653 కోట్ల రూపాయలతో బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణ
- రత్లాం-వార్ధా మధ్య రైల్వే లైన్‌కు ఆమోదం




## ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు

- ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి
- ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయి
- జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతం
- పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయి

## కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!

- తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు
- కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడి
- కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం



## వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవు

- బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్
- పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదు
- బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ

హైదరాబాద్

తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు - మిగతా3లో



# ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు

**సింగపూర్:** పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని, ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు. ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా-సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్, స్కిల్లింగ్, హెల్త్, మారిటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్ ఉన్నారు.



# కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ?

# ఆందోళన అవసరమా?!

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. మంగళవారం రాత్రి నాటికి దేశంలో 1010 క్రియాశీల కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. మన దగ్గర వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొవిడ్ కేసులు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. గతంలో ఇన్ఫెక్షన్లు సోకడం, టీకాలు వేసుకోవడం ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఒక కారణమని పేర్కొంటున్నారు. ఇమ్యూనిటీ క్షీణించడం ద్వారా వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులు తిరిగి వైరస్ బారిన పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు. అయితే, జేఎన్.1 ఉపరకమైన ఎన్‌బీ 1.8.1 వంటి కొత్త వేరియంట్లు బాధితులపై తీవ్రమైన ప్రభావం చూపినట్లు మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి రుజువల్లేవు.



**కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం చేయాలి**

ఇతర శ్వాసకోశ వ్యాధుల్లాగే కరోనా కూడా చల్లని, అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగినదే. దేశంలోని అనేక నగరాల్లో సీజనల్ ఫ్లూ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్న వాతావరణం కూడా కరోనా వ్యాప్తికి అనుకూలంగా ఉన్నట్లు కనబడుతోంది. మరీ ముఖ్యంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల గాలిలో తేమ శాతం అధికంగా ఉండటం కూడా ఈ వైరస్ మళ్లీ వ్యాప్తి చెందడానికి కారణం కావొచ్చనే విశ్లేషణలూ వినబడుతున్నాయి. దీనికితోడు ప్రస్తుత పరిస్థితుల్లో కొవిడ్ టెస్టింగ్, జన్యుపరమైన నిఘా తగ్గడం వంటివీ మరో కీలకాంశమని పలు కథనాలు పేర్కొంటున్నాయి.

కొవిడ్-19ను ఎండమిక్‌గా గుర్తించినప్పటి నుంచి సాధారణ పరీక్షలు, జన్యుశ్రేణిపై విశ్లేషణలు, పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో ఈ వైరస్ మళ్లీ వ్యాపించడానికి కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు. సింగపూర్, ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో ఇటవల కేసులు పెరుగుతున్నాయి. మే మాసం తొలి రోజుల్లో సింగపూర్‌లో దాదాపు 30శాతం మేర ఇన్ఫెక్షన్లు పెరిగాయి. అయితే, భారత్‌లో మాత్రం కొవిడ్ వ్యాప్తి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితమైనట్లు కనబడుతోంది. దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల్లో ఒక్క కేరళలోనే దాదాపు 43శాతం ఉండగా.. మహారాష్ట్ర 21శాతంతో రెండో స్థానంలో, ఢిల్లీ, గుజరాత్ , తమిళనాడు వరుసగా 10, 8, 7శాతాలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే, ప్రపంచంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అప్రమత్తమైంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్‌లలో ఏదీ ఆందోళనకరమని నిర్ధారణ కాలేదు. దేశంలో తాజా పరిణామాల నేపథ్యంలో కొవిడ్ వ్యాప్తిని కట్టడి చేసేందు వైరస్ లక్షణాలు ఉన్నవారిని గుర్తించేందుకు టెస్టులు పెంచాలని ఆరోగ్యశాఖ సూచిస్తోంది. అలాగే, 60 ఏళ్లు పైబడిన వారు, ఇప్పటికే పలు అనారోగ్యాలతో బాధపడుతున్న వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, కొవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లడం వంటి చర్యలు పాటించాలని కోరుతున్నారు.

## కళ్లెదుటే శత్రువున్నా వెరవని నారీమణి..

# 'సిందూర్'కు సిసలైన అర్థం నేహా భండారి

**జమ్మూ:** కంటికి కన్పించేంత దూరంలో శత్రువు.. దాడుల రూపంలో ముంచుకొస్తున్న ముప్పు.. అలాంటి సమయంలో ప్రత్యర్థికి ఎదురొడ్డి పోరాడటం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ, ఆమె ఎదురునిలవడమే గాక.. తన సైన్యంతో శత్రుమూకలను తరిమికొట్టింది. ఆమే అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి ఆపరేషన్ సిందూర్ వేళ ఆమె చూపిన ధైర్య సాహసాలు అసమానం. ఆ సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల్లో ఒక బోర్డర్ అవుట్‌పోస్ట్‌ను కమాండ్ చేసిన ఏకైక మహిళా బీఎస్ఎఫ్ అధికారి ఆమే కావడం విశేషం.




**ఎవరీ నేహా భండారి..?**

ఉత్తరాఖండ్‌కు చెందిన నేహా భండారి 2022లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో చేరారు. ఈమెది సైనిక కుటుంబ నేపథ్యం. తాత ఆర్మీలో పనిచేయగా.. తండ్రి సీఆర్పీఎఫ్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి కూడా ప్రస్తుతం సీఆర్పీఎఫ్ విభాగంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబం నుంచి సైన్యంలో చేరిన మూడో తరం వ్యక్తి ఈమె. ప్రస్తుతం జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పోస్ట్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**150 మీటర్ల దూరంలో శత్రువు ఉన్నా..**

నేహా విధులు నిర్వర్తిస్తున్న పోస్ట్‌కు కేవలం 150 మీటర్ల దూరంలోనే పాకిస్థానీ పోస్టు ఉంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత నుంచే ఈ సరిహద్దుల్లో అలజడి వాతావరణం కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ రేంజర్లు మన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు పాల్పడ్డారు. వాటిని నేహా నేతృత్వంలోని బృందం సమర్థంగా ఎదుర్కొంది. మరో ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి శత్రు దాడిని ఆమె తిప్పికొట్టారు. "అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తించినప్పటికీ.. చాలా గర్వంగా ఉంది. నా ఆధ్వర్యంలో మూడు పోస్టులు ఉన్నాయి. అక్కడి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పాక్ దాడులను ఎదుర్కొన్నాం. శత్రు సైన్యం లొకేషన్లను టార్గెట్ చేసి అందుబాటులో ఉన్న ప్రతి ఆయుధంతో ప్రతిదాడి చేశాం. మా సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఏ మాత్రం వెరవకుండా నిలిచారు. ఎందుకంటే మేం పనిచేస్తున్నది దేశ ప్రజల రక్షణ కోసం" అని ఆమె పీటీఐతో మాట్లాడుతూ గర్వంగా తెలిపారు. "పురుష సిబ్బందితో పోలిస్తే మహిళలు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించాం. నాతో పాటు 18-19 మహిళా బోర్డర్ గార్డులు ఉన్నారు. ఇందులో ఆరుగురు గన్ పొజిషన్లలో ఉంటూ శత్రు దాడిని నేరుగా ఎదుర్కొన్నారు. పాక్ వైపు నుంచి వస్తున్న డ్రోన్లు, మోర్టార్ షెల్స్‌ను మేమంతా సమర్థంగా కూల్చేశాం" అని నేహా వెల్లడించారు. వీరి బృందంపై బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్‌లోని మహిళా సిబ్బంది అద్వితీయ పాత్ర పోషించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు వారికి అవకాశం ఉన్నప్పటికీ.. ఫార్వర్డ్ పోస్ట్‌లోనే ఉన్నారు. పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తించి శత్రువులకు గట్టిగా బుద్ధి చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'కు అసలైన నిదర్శనంగా నిలిచారు" అని ఆయన ప్రశంసించారు.

## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం



**ఇంఫాల్:** మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం రాధేశ్యామ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని గవర్నర్‌కు తెలియజేసేందుకు 10 మంది ఇక్కడికి వచ్చాం. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం అధిష్టానం చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరిందా? అనే ప్రశ్నకు రాధేశ్యామ్ సమాధానం దాటవేశారు. 2023 మేలో మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలతో హింసాత్మక పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు 20 నెలలపాటు అవి కొనసాగాయి. ఈ అల్లర్లలో 250 మంది మరణించగా.. వేల మంది మణిపూర్ నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన సీఎం పదవికి రాజీనామా చేశారు. అయితే.. సీఎం అభ్యర్థిపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం రాని నేపథ్యంలో రాష్ట్రపతి పాలన వైపే కేంద్రం మొగ్గుచూపింది. దీంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపూర్ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 32 సీట్లు నెగ్గింది. మొత్తం 60 సీట్లకుగానూ బార్డర్ మెజారిటీ దక్కించుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అయితే హింస కారణంగా సీఎం రాజీనామాతో.. రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది.

## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు..



**ఢిల్లీ:** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

**ఏ పంటకు ఎంఎస్‌పీ ఎంత పెంచారంటే..**

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ.328బీ సజ్జలు రూ.150బీ రాగులు రూ.596బీ మొక్కజొన్న రూ.175బీ కందిపప్పు రూ.450బీ పెసర రూ.86బీ మినుములు రూ.400బీ వేరుశెనగ రూ.480బీ పొద్దుతిరుగుడు రూ.441బీ సోయాబీన్ రూ.436బీ కుసుమలు రూ.579బీ వలిశలు (గడ్డినువ్వులు) రూ.820బీ పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

## పాపం కమల్ హాసన్.. సిద్ధరామయ్య సెటైర్లు

**బెంగళూరు:** కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందన్న ప్రముఖ నటుడు కమల్ హాసన్ వ్యాఖ్యలపై కన్నడనాట తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అన్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కమల్ కామెంట్‌పై స్పందించారు. కన్నడ భాషకు ఎంతో చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఆ విషయం తెలియకపోయి ఉండొచ్చు అంటూ సిద్ధరామయ్య అన్నారు. మరోవైపు కర్ణాటక బీజేపీ చీఫ్ విజయేంద్ర యడియూరప్ప సైతం కమల్ వ్యాఖ్యపై మండిపడ్డారు. "మాతృభాషను ప్రేమించడం మంచిదే అయినా.. ఇతర భాషలను అవమానించడం సరైంది కాదని అన్నారాయన. ఇది కన్నడ ప్రజలను మాత్రమే కాదు.. శివరాజ్ కుమార్ లాంటి అగ్రనటుడిని కూడా అవమానించడమే. కన్నడ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించిన కమల్ తక్షణమే క్షమాపణలు చెప్పాలి" అని విజయేంద్ర డిమాండ్ చేశారాయన. చెన్నైలో జరిగిన థగ్ లైఫ్ చిత్ర ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ "మీ భాష(కన్నడ) కూడా తమిళం నుంచే పుట్టింది' అని అన్నారు. ఈ కామెంట్‌పై ఇటు రాజకీయంగా, అటు సోషల్ మీడియాలోనూ కమల్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కన్నడ పరిరక్షణ సంస్థ కర్ణాటక రక్షణ వేదిక కమల్ వ్యాఖ్యలపై భగ్గుమంది. క్షమాపణలు చెప్పకపోతే సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరించింది. మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి లీడ్ రోల్స్‌లో నటించిన థగ్ లైఫ్ సినిమా జూన్ 5వ తేదీన విడుదల కావాల్సి ఉంది.



# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89% పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

ఇంకా సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే.. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు%ా% మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకు మాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్సలర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటున్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవు

-మొదటిపేజీ తరువాయి

ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి తప్పనిసరి పార్టీకార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.

**పోరాటం చేయాలి**

బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## జూన్ 2 ఏం జరగబోతోంది

**హైదరాబాద్ :** సొంత పార్టీపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దారెటు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. పార్టీతో దూరంగా ఉంటున్న కవిత.. సొంత పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారనే ఊహాగానాలు తెలంగాణ రాజకీయవర్గాల్లో జోరందుకుంది. ఇక నిన్న కవితతో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదరరావుతో పాటు పార్టీ లీగల్ సెల్ ఇంచార్జ్ గండ్ర మోహనరావు సమావేశమయ్యారు. కవితను బుజ్జగించేందుకు ఆ ఇద్దరు నేతలు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని తెలుస్తోంది. మరోవైపు కవిత వ్యవహారంపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తండ్రి, కూతురి మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ పెడుతున్నారని.. షర్మిల తరహాలో కవిత కూడా పాదయాత్ర చేస్తారని కామెంట్ చేశారు. ఇదిలా ఉంటే తన యాక్షన్ ప్లాన్ అమలు చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ జాగృతికి సంబంధించి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించారు. సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామన్నారు. టీజీబీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామమని.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. మోదీ కోసమే సీఎం రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. ఇటీవలె ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వ్యక్తిగతంగా రాసిన ఒక లేఖ లీక్ అయిన విషయం తెలిసిందే. దానిపై కవిత స్పందిస్తూ.. తన లేక ఎలా లీక్ అయింది అంటూ ప్రశ్నించారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని, కేసీఆర్ దేవుడే కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. కవిత లేకపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరోక్షంగా స్పందించిన విషయం తెలిసిందే. ఎవరైనా లేఖలు రాయొచ్చని, తమది ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ అని.. అయితే సమస్యలుంటే అంతర్గతంగా పరిష్కరించుకుంటామని కూడా ఆయన అన్నారు.

## భూ మాఫియా..ఆరాచకం

**అదిలాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఇప్పల్ నవేగామ్ గ్రామంలో భూ మాఫియా రెచ్చిపోతోంది. గ్రామానికి చెందిన వందకు పైగా కుటుంబాలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాయి. తమ భూమి, ఇళ్లను ఖాళీ చేయాలంటూ ముగ్గురు వ్యక్తులు రెండు సంవత్సరాలుగా నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామీణులు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ)ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆసిఫాబాద్ మండలానికి చెందిన శ్రీనివాస్, చరణ్ దాస్, మనోజ్ అనే ముగ్గురు వ్యక్తులు ఇప్పల్ నవేగామ్ గ్రామానికి చెందిన భూమి తమదేనని, తమ పేరున పట్టా ఉందని గ్రామస్తులతో ఇళ్లను ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారు. గ్రామంలో సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నారు. ఇలా వారు గత రెండు సంవత్సరాలుగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆర్‌డీఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ముగ్గురు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించి.. గ్రామస్తులను మానసికంగా వేధిస్తున్నారని, కొన్నిసార్లు భౌతిక దాడులకు కూడా ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీని వల్ల గ్రామస్థులు నిరంతరం భయంతో బతుకుతున్నారని.. తమ ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బాధితుల వాదన ప్రకారం.. వారు నివసిస్తున్న ఈ స్థలంలో గత 200 సంవత్సరాలుగా వారి పూర్వీకులు నివసిస్తున్నారు. తరతరాలుగా ఇదే గ్రామంలో నివాసముంటూ.. ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు వంటి అన్ని రకాల ప్రభుత్వ పన్నులను సక్రమంగా చెల్లిస్తున్నట్లు గ్రామస్తులు రుజువులు చూపిస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల్లో కూడా తమ పేర్లు ఉన్నాయని, అన్ని రకాల హక్కులు తమకే ఉన్నాయని వారు బలంగా చెబుతున్నారు. తాము నివసిస్తున్న భూమిపై అసలు ఎలాంటి వివాదం లేదని.. అక్రమంగా ఆ ముగ్గురు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భూ మాఫియా బెదిరింపుల వల్ల గ్రామంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, తమకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ధర్నా కూడా నిర్వహించారు. అధికారులు తక్షణమే స్పందించి, బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. తమ భూములకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈ సారి నలుగురికి అవకాశం

**హైదరాబాద్ :** తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి. కేబినెట్ లో ఆరు పదువులు ఖాళీ ఉండగా.. కొత్తగా నలుగురిని తీసుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం దక్కనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లనుసైతం కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీ టెన్ జన్‌పథ్‌లోని సోనియాగాంధీ నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పార్టీ వ్యవహారాల జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యారు. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం. తెలంగాణ మంత్రివర్గ విస్తరణతోపాటు పీసీసీ నూతన కార్యవర్గం అంశాలను రాహుల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అంతేకాక నాలుగు మంత్రి పదవుల భర్తీకి సంబంధించి ఏడుగురి పేర్లు ప్రయారిటీలో ఉన్నాయని వివరించారని, దానిపై లిస్ట్ కూడా అందజేసినట్లు సమాచారం. అదేవిధంగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, తక్కువ సంఖ్యతో కూడిన పీసీసీ కార్యవర్గ లిస్ట్ ను సమర్పించినట్లు తెలిసింది. వేణుగోపాల్ తరువాత టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా రాహుల్ తో భేటీ అయ్యారు. కేబినెట్ కూర్పు, పీసీసీ కార్యవర్గం, కవిత లేఖ, రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై రాహుల్ ఆరా తీసినట్లు తెలిసింది. రాహుల్‌తో భేటీ తరువాత మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే రెండు సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి చెప్పామని, కేబినెట్ లో బీసీలకు ప్రాధాన్యం



కల్పించాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే కేబినెట్ కూర్పు ఉంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఒకటి రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గం ప్రకటన ఉంటుందని మహేశ్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ కేబినెట్ లో కొత్తగా నలుగురికి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నాలుగు మంత్రి పదవులకుగాను ఏడుగురు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు, వీరిలో నాలుగు సామాజిక వర్గాలకు చెందిన నలుగురిని కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. వాస్తవానికి మంగళవారమే కేబినెట్‌లో చోటుదక్కించుకున్న వారి పేర్లపై ప్రకటన రావాల్సి ఉన్నా ఏఐసీసీ చీఫ్ మల్లిఖర్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో వాయిదా పడినట్లు తెలిసింది. బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. ఖర్గే ఈనెల 30న ఢిల్లీకి వస్తారని తెలుస్తోంది. ఆయన రాగానే మంత్రి వర్గం విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు మోక్షం లభిస్తుందోనని ఆశావహులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# కవితకు బలాలు ఏంటీ... బలహీనతలు ఏంటీ

**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత. తెలంగాణలో కేసీఆర్ కుమార్తెగా ప్రజలకు పరిచయం అయిన కవిత ఆ తర్వాత కాలంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. అటు ఉద్యమంలో, ఇటు రాజకీయాల్లో తనకుంటూ ఓ స్థానం ఏర్పాటు చేసుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. తెలంగాణలో ఇక చెప్పనక్కరలేదు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న ప్రతీ ఒక్కరికీ కవితకు ఉద్యమ రాజకీయాలు, తెలంగాణ రాజకీయాలతో ఉన్న సంబంధాలు తెలుసు. అయితే మైడియర్ డాడీ అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ ఇప్పుడు సంచనలమైంది. బీఆర్ఎస్ పార్టీ చీలుతుందా అన్న చర్చ దగ్గరి నుంచి కవిత కొత్త పార్టీ పెట్టేస్తున్నారనే వార్తలు చక్కర్లు కొట్టే స్థాయికి చేరాయి. అయితే బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుందన్నది మాత్రం ఆమె లేఖ ద్వారానే బహిర్గతమైంది. అయితే ఇప్పటి వరకు దీనిపై పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడటం మినహా అందరూ సైలంట్ గా ఉన్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు కేసీఆర్ నుంచి కవితకు ఎలాంటి పిలుపు రాలేదు. అయితే కేసీఆర్ దూతలుగా రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, పార్టీ లీగల్ సెల్ ఇంఛార్జి గండ్ర మోహన్ రావు మూడు గంటల పాటు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో తన లేఖను బయటపెట్టిన వ్యక్తులెవరో తెల్చాలని, తన రాజకీయ భవిష్యత్తుపై హమీ ఏంటని, పార్టీలో తన స్థానం ఏంటని కవిత ప్రశ్నించినట్లు తెలిసింది. కేసీఆర్‌తో నేరుగా చర్చించాలని తాను అనుకుంటున్నట్లు వారితో కవిత చెప్పినట్లు సమాచారం. రానున్న రోజుల్లో దీనిపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకుంటారు. ఒక వేళ ఈ విషయంలో ఆయన మౌనం దాల్చితే కవిత ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడే చేప్పలేం. అయితే ఒక వేళ ఈ చర్చలు విఫలమై కవిత పార్టీ పెడితే ఎలా ఉంటుంది? అసలు పార్టీ పెట్టే శక్తి కవితకు ఉందా? తెలంగాణలో కొత్త పార్టీకి అవకాశం ఉందా ? కవిత కొత్త పార్టీ పెడితే ఏ పార్టీ నష్టపోతుంది ? అన్న అంశాలు చూద్దాం.

**కవిత ప్లస్ పాయింట్స్ ఏంటంటే??**

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కూతురుగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. అదే రీతిలో పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావుకు ఎలాంటి ఫాలోయింగ్ ఉందో అలాంటి ఫాలోయింగ్ ను కవిత సంపాదించుకున్నారు. కొత్తగా తనను తాను తెలంగాణ ప్రజలకు పరిచయం చేసుకోనక్కరలేని మంచి అవకాశం కవితకు ఉంది. ఇది ఓ పార్టీ పెట్టడానికి మంచి బలాన్ని ఇచ్చే అంశంగా చెప్పవచ్చు.

తెలంగాణ ఉద్యమంలో కవిత పాత్రకు మంచి గుర్తింపు ఉంది. తెలంగాణ జాగృతి వంటి సంస్థను స్థాపించి, ఆ సంస్థతో తెలంగాణ భాష, సంస్కృతి, పండుగల పట్ల ప్రజల్లో ఓ చైతన్యాన్ని తీసుకురావడంలో సఫలీకృతం అయ్యారు. ఈ సంస్థ ద్వారా తెలంగాణ ప్రజలో ఓ సంబంధాన్ని ఏర్పరుచుకోగలిగారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు ఈ సెంటిమెంట్ ఏదో రూపంలో ఉపయోగపడుతుంది. కవిత కొత్త పార్టీ పెడితే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరు, ఉద్యమ కేసుల్లో ఉండంటం వంటి అంశాలు ప్రజలను దగ్గర చేసేందుకు ఉపయోగపడతాయి. పార్టీ ప్రారంభానికి ఇది ఓ ఉపయోగపడే అవకాశం ఉంది. కవిత ఇప్పటికే అధ్యక్షురాలిగా ఉన్న తెలంగాణ జాగృతి సంస్థ కొత్త పార్టీ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలోని గ్రామ స్థాయి వరకు తెలంగాణ జాగృతి సంస్థను కవిత విస్తరింప జేశారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ అంతటా ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లోను, విదేశాల్లోను జాగృతి శాఖలు ఉన్నాయి. కొత్త పార్టీ పెట్టేందుకు ఈ బేస్ కవితకు బాగా లాభిస్తుంది. కొత్తగా పార్టీ ఏర్పాటు చేసే లాంఛింగ్ సమస్యలు ఏవీ కవితకు వచ్చే అవకాశం లేదు. ఇలా తెలంగాణ జాగృతి సంస్థ కొత్త పార్టీ ఏర్పాటుకు లాంఛింగ్ పాడ్ లా ఉపయోగపడుతుంది. తెలంగాణలో ప్రజాకర్షణ గల మహిళా రాజకీయ నాయకుల కొరత ఉంది. మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునే శక్తి ఉన్న మహిళా నేతలు తెలంగాణలో లేరనే చెప్పాలి. ఈ లోటును కవిత పూడ్చే అవకాశం ఉంది. మహిళలను ఆకట్టుకునే నాయకురాలిగా ఎదిగే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ జాగృతి సంస్థ, మహిళా రిజర్వేషన్లపై చేసిన కార్యక్రమాలు, కవితకు ఉన్న రాజకీయ అనుభవం కొత్త పార్టీ పెట్టేందుకు కలిసి రావచ్చు. ఉద్యమ నాయకురాలిగా, పార్లమెంట్ సభ్యురాలిగా, శాసనమండలి సభ్యురాలిగా ఉన్న అనుభవం పార్టీ నడపడంలో కొంత బలాన్ని ఇస్తుంది. అంతే కాకుండా కేసీఆర్ కూతరు కావడంతో తన తండ్రి పార్టీని నడిపిన తీరు, సంక్షోభ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు వాటి వల్ల వచ్చిన విజయాలు, ఓటములు దగ్గర నుంచి చూసిన అనుభవం కూడా కలిసి వస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పట్ల విముఖత ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఓ కొత్త ప్రత్యామ్నాయాన్ని చూస్తుంటారు. అలాంటి సందర్భంలో కవిత పెట్టే పార్టీకి ఈ రాజకీయ పరిస్థితులు కొంత మేర కలిసి రావచ్చు. అలాంటి నేతలు కొత్త పార్టీలోకి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి చేరికలు కొత్త పార్టీలో జోష్ నింపుతుందనడంలో సందేహం లేదు.

బలహీనతలు ఏంటీ...

తెలంగాణలో ఇప్పటికే కేసీఆర్ కుటుంబపై ఉన్న ప్రధాన ఆరోపణ కుటుంబ రాజకీయాలు అనే ముద్ర. బీఆర్ఎస్ నుంచి వీడి కొత్త పార్టీ పెట్టినా కవితకు ఆ ముద్ర తప్పదు. అటు విపక్షాలు, ప్రజల నుంచి వచ్చే రాజకీయ విమర్శలు కొత్త పార్టీ పెట్టే విషయంలో ప్రతికూలం కావచ్చు. లిక్కర్ స్కాంలో ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలతో కవిత జైలుకు వెళ్లి రావడం ప్రధాన ప్రతికూలాంశంగా మారవచ్చు. అయితే కేసు నుంచి కవిత బయటపడే వరకు విపక్షాలు కవితను రాజకీయంగా వెనక్కు నెట్టే అస్త్రంగా లిక్కర్ స్కాం కేసును ఉపయోగిస్తాయనడంలో సందేహం లేదు. కొత్త పార్టీ పెట్టే వ్యక్తి రాజకీయ జీవితం మచ్చ లేనిదిగా ఉంటేనే పార్టీ నడపటం కష్టమైన ప్రస్తుత రాజకీయాల్లో లిక్కర్ స్కాంలో ఆరోపణలతో పార్టీని పెట్టి దాన్ని నడపడం కవితకు కత్తిమీద సామే అని చెప్పాలి.

ప్రస్తుత పరిస్థితుల్లో కవిత కొత్త పార్టీ పెట్టేందుకు తెలంగాణలో రాజకీయ వాతావరణం అనుకూలంగా లేదనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలో ఉండటం, బీజేపీ క్రమ క్రమంగా తన బలాన్ని పెంచుకుంటూ ఉన్న తరుణం ఇది. బీఆర్ఎస్ పార్టీ కూడా భారీ బహిరంగ సభను వరంగల్ లో నిర్వహించి ప్రజాకర్షణ శక్తి ఏ మాత్రం తమ చీఫ్ కేసీఆర్‌కు తగ్గలేదని నిరూపించుకుంది. ఈ ఉత్సాహంతో ముందుకు సాగుతుంది ఇలాంటి రాజకీయ వాతావరణంలో కవిత కొత్త పార్టీ పెడితే ప్రజల నుంచి అనుకున్న రీతిలో మద్దత్తు వస్తుందని ధీమాగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. కవిత కొత్త పార్టీ పెడితే బీఆర్ఎస్‌కు నష్టం కలిగించడమే ప్రధాన లక్ష్యం అవుతుంది. ఆ పార్టీ ఓటర్లలోనే ఎక్కువ చీలిక వస్తుందన్నది నిజం. ఆ పార్టీలోని అసంతృప్త నేతలు, కార్యకర్తలు, ఓటర్లు కొద్ది మంది కవిత వైపు తిరగవచ్చు. కాని ఇది బీఆర్ఎస్‌కు, అటు కవితకు లాభం చేకూర్చేది కాకుండా కాంగ్రెస్, బీజేపీలకు లాభించే అవకాశం ఉంది ఏ పార్టీ స్థాపించినా దానికో లక్ష్యం ఉంటుంది. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికే కాంగ్రెస్ , బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాల వంటి పార్టీలు ఓ బలమైన కారణాలతో పురుడు పోసుకున్నవి . పక్క రాష్ట్రంలో తీసుకున్నాటీడీపీ , వైసీపీ ఆవిర్భావం వెనుక బలమైన ప్రజా లక్ష్యాలు ఉన్నాయి. అయితే కవిత పెట్టే కొత్త పార్టీ తనకు అన్యాయం జరిగిందని చెబితే ప్రజలు ఆమోదం తెలిపే స్థితిలో లేరు. ఓ బలమైన ప్రజల ఆకాంక్షలను లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాంటి సెంటిమెంట్ ఉంటే తప్ప కొత్త పార్టీ నిలదొక్కుకునే పరిస్థితి ఉండదు. కొత్త రాజకీయ పార్టీ స్థాపన అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. నిధులు భారీగా అవసరం. కేసీఆర్ కుమార్తెగానో లేదా జాగృతి అధ్యక్షురాలిగానో నిధుల సేకరణ అంత సుళువుగా సాధ్యమయ్యే పని కాదు. కొత్త నాయకులను, కార్యకర్తలను తన వైపు తిప్పుకోవడం కూడా అంత ఈజీగా జరిగే పని కాదు.

మొత్తానికి అసంతృప్తితో ఉన్న కవిత కొత్త పార్టీ పెడుతారా లేకుంటే టీ కప్పులో తుపాను లా బీఆర్ఎస్ లో ఈ సంక్షోభం ముగియనుందా? అన్నది వేచి చూడాల్సిందే. అయితే కొత్త పార్టీ స్థాపనకుపై అంశాలు ప్రభావితం చూపే అవకాశం మాత్రం ఉన్నాయి. కవిత కొత్త పార్టీ పెట్టడం అనేది మాత్రం సాహసోపేతమైన చర్యగా చూడాల్సిందే. బీఆర్ఎస్‌లో డైనమిక్‌గానే కవిత వ్యవహార శైలి ఉంటుందని గులాబీ నేతలు చెబుతుంటారు. కేసీఆర్‌కు కవిత లేఖ రాయడం, ఆ లేఖ బహిర్గతం కాగానే సైలంట్‌గా ఉండకుండా తన లేఖను బయపెట్టింది కేసీఆర్ చుట్టు ఉన్న దయ్యాలే అని, కోవర్టులే అని మీడియా ముందుకు వచ్చి ధైర్యంగా మాట్లాడటం ఇవన్నీ కవిత ఓ కచ్చిత నిర్ణయానికి వచ్చి చేస్తున్న చర్యలుగానే చూడాల్సి వస్తుంది. పార్టీలో తన స్థానం ఏంటో తెలుసుకునేందుకు ఈ రీతిలో కవిత స్పందన ఉందన్నది బీఆర్ఎస్ కీలక నేతల మాట. ఇనాళ్లు పార్టీలో ఉండి పని చేసిన తన లాంటి నేతను పక్కన పెడితే చూస్తూ తాను ఊర్కునే రకం కాదన్న హెచ్చరిక గత రెండు మూడు రోజుల పరిణామాలు చెబుతున్నాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట. అయితే కేసీఆర్ లాంటి లెంజడరీ నాయకుడ్ని, కేటీఆర్, హరీశ్ రావు లాంటి రాజకీయ చతురత ఉన్న నేతలను కాదని కవిత తన రాజీకీయ భవిష్యత్తు కోసం పార్టీ పెట్టి వారికి ఎదురెళ్లుతుందా ? అంత సాహసం చేస్తుందా ? అన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో ఉంది.

గురువారం 29 మే 2025
http://www.agnidharanews.com
అగ్నిధార

## సంపాదకీయం

# ముందే రగిలిన ఎన్నికల వేడి

బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ –నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29–, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపపడింది కుటుంబమేనని నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖనేత భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హెూరాహెూరీగా తలపడినా బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో ననే ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్ సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఎగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీష్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ 'సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఎ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బతీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు. అది నిజం కాకపోతే 35 యేళ్ళ తేజస్వి కి, 73 యేళ్ల నితీశ్ కు పోటీ జరిగితే బీహార్ ప్రజలు ఎవరిని గెలిపిస్తారు అనేది ఆసక్తికరంగా ఉంది. బీహార్ సామాజిక స్వరూపాన్ని పరిశీలిస్తే అగ్రవర్ణాలు 16 శాతం కాగా, బిసిలు 27 శాతం, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, దళితులు దాదాపు 20 శాతం, ముస్లింలు 17 శాతం, యాదవ్‌లు 14 శాతం ఉన్నారు. బీహార్‌లో నెలకు 6 వేల కంటే ఆదాయం గలవారు 34 శాతం ఉన్నారు. చంద్రగుప్తుడు, అశోకుడు యేలిన మౌర్యసామ్రాజ్య వైభవం, గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు వంటి మహాత్ములు జన్మించిన పుణ్యభూమి, ఒకప్పుడు నలందా వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెంతో వైభవంగా విల'సిల్లిన' చారిత్రక భూమి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు గడిచినా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరం. అపార మానవ వనరుల వినియోగానికి కులమత ,ప్రాంతీయ ధోరణులు లేకుండా అభివృద్ధే ఏకోన్ముఖంగా. నడిపే దక్షత గల నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం.

# ఆహారపు అలవాట్లపై అవగాహన ఏదీ?



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు. మనిషి బతకడానికి తిండి అత్యవసరం. అయితే తిన్న తిండి జీర్ణం కావడం అతి ముఖ్యం. అందుకే ఎలాంటి ఆహారం తినాలి? ఎంత తినాలి? అదెంత శుభ్రంగా ఉండాలి? ఉప్పు, కారం వంటి వాటితో పాటు ఎంత మోతాదులో ఆహారం తీసుకోవాలి? అనే అంశాలపై కనీస అవగాహన ఉండి తీరాలి. ఆరోగ్యానికి ఆహారమే పునాది. రోజును ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభించాలి. చాలావరకు జబ్బులకు గతి తప్పిన ఆహార అలవాట్లే కారణం. భోజనం చేసేటప్పుడు ప్రశాంతంగా ఉండాలి. భోజనం మీదే దృష్టి పెట్టి, రుచిని ఆస్వాదిస్తూ తినాలి. బాగా నములుతూ, నెమ్మదిగా తినాలి. పూర్తిగా నమలి తింటే ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు సరిగా ఒంట పడతాయి. ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ సమతులంగా ఉండేలా చూసుకోవాలి. రోజుకు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తినాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసు. వీటిల్లో 150 గ్రాముల పండ్లు, 250 గ్రాములు కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. మనిషి ఆరోగ్యం జీర్ణ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. కొవ్వు పదార్థాలు కాకుండా, ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా జీర్ణ క్రియ సమస్యలు మటుమాయం అవుతాయి. గుండె, ఎముకల ఆరోగ్యం, శరీరంలోని మిగిలిన భాగాల ఆరోగ్యాన్ని కాపాడు కోవడం వెనుక జీర్ణ వ్యవస్థ పనితీరు చాలా ముఖ్యం. ఆరోగ్యం మన చేతుల్లో ఉండాలంటే , జీర్ణవ్యవస్థలో ప్రధానమైన కాలేయం ను జాగ్రత్త గా కాపాడు కోవాలి. జీర్ణ వ్యవస్థలో వచ్చే మార్పుల ద్వారా

గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యల వల్ల గుండె మంట, కడుపు నొప్పి, అతిసారం, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు కలిగే అవకాశం ఉంటుంది. చిరు తిండ్లు, ఘాటైన ఆహారం అధిక కెఫిన్, పంచదార సేవనం, తదితర అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఉదర నాళంలో సమస్యలు వస్తాయి. అధిక కొవ్వుతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల పేగుల గీతలలో మార్పులు కలిగించి ఉదర నాళంలో కణితులు ఏర్పడే అవకాశం కలుగుతుంది. ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల, ఐబిడి, హెమరాయి, మలబద్ధం కలిగిన వ్యాధులను నివారించ వీలు కలుగుతుంది. తీసుకునే ఆహారంలో సరిపడా ప్రొటీన్ ఉండేలా, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. జీర్ణ వ్యవస్థ ప్రక్రియను తగ్గించే అధిక కొవ్వు కలిగిన ఆహారాన్ని పరిమితం చేసుకోవాలి. వంటకాల్లో ఆలీవ్ ఆయిల్ను వినియోగించడం చేయాలి. ఆహారం జీర్ణం కావడానికి సమయం ప్రకారం ఆహారాన్ని తీసుకోవడం అతి ముఖ్యం. పసిరకలు, పానిక్రియాస్ సమస్యలతో పాటు మలబద్ధకం, మలంలో రక్తం రావడం, కొలన్ క్యాన్సర్ వంటి సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు తరుచూ వస్తుంటాయి. పొగ తాగడం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. నిరంతర ఒత్తిడి వల్ల కూడా అల్సర్ రావడానికి అవకాశాలు ఉంటాయి. మామూలుగా త్రేన్పులు వచ్చినా, అపాన వాయువులు ఎక్కువగా వచ్చినా గ్యాస్ట్రిక్ సమస్య ఏర్పడిందని అనుకోవడం, అలా ప్రపంచంలో గ్యాస్ట్రిక్ నివారణకు ఏటా రూ లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు. దోసకాయలు, పుచ్చకాయ, మామిడి మొదలైన పండ్లలో నీరు ఉంటుంది. ఈ పండ్లు అవయవాలను, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచ డానికి సహాయ పడతాయి. ఆహారంలో వీలైనంత ఎక్కువ తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు ఉండాలి. సమతుల్య భోజనం తినడానికి ప్రయత్నించాలి. రుచిగా ఉందని అతిగా తినకుండా చూసుకోవాలి. గింజలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. చిరుతిండి, కృత్రిమ మధుర పదార్థాలు, రంగులు లేదా అధిక చక్కెరను కలిగి ఉన్న అధిక ప్రాసెస్ చేసిన ఆహారాలను నివారించాలి. మానసిక ఒత్తిడి... గుండె సమస్య నుండి జీర్ణ సమస్యల వరకు అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒత్తిడి స్థాయిల క్రమబద్ధీకణకు వ్యాయామం, ధ్యానం, యోగా, ఇష్టపడేదాన్ని చేయడం, శరీరంపై ఒత్తిడి వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి.

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్–ఎ–అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, "ఆలం అరా" విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన "పఠాన్" నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియెర్నా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు – కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు.పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను "ది గ్రేటెస్ట్ షోమాన్"గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద– అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝూ (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార – (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%–% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%–% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956– సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%–% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

# పర్వతారోహణకు పెరుగుతున్న ఆదరణ

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830– 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్–రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా–నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ంటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్టైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం.

# కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుంది

**ఏఐటియుసి లో చేరిన వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,**
**స్వంత ఇంటి పథకం కోసం కృషి చేస్తాం.**
**ఏ.ఎల్.పి గేట్ మీటింగ్ లో ఏఐటియుసి నాయకులు.**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు ముస్కె సమ్మయ్య, వై.వి.రావులు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ త్రీ ఏరియా లోని ఏ ఎల్ పీ గని లో ఫిట్ సెక్రటరీ గంగాధర్ అధ్యక్షతన బుధవారం జరిగిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి లో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల అనేక సమస్యల్ని పరిష్కరించడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. కార్మికులు తమ పిల్లల విద్య కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయుచున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడి సెంట్రల్ సిలబస్ విద్యను అందించాలని చేసిన డిమాండ్ మేరకు యాజమాన్యం అంగీకరించి భూపాల్ పల్లి, కొత్తగూడెం రామగుండంలో సెక్టార్ త్రీ పాఠశాలలలో సిబిఎస్ఇ సిలబస్ ను ప్రారంభించారని వారు తెలిపారు. అదేవిధంగా కార్మికులకు ప్రమోషన్ పాలసీలో భాగంగా ప్రమోషన్ వచ్చిన ప్రతి కార్మికుడికి ప్రమోషన్ ఇంక్రిమెంట్ల ఇప్పించడం జరుగుతుందని వారు తెలిపారు. సింగరేణిలో కార్పొరేట్ వైద్యం కోసం హైదరాబాదులో సింగరేణి కార్పోరేట్ వైద్యశాలను ఏర్పాటు చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా సొంతింటి పథకాన్ని అమలు చేయడానికి ఏఐటియుసి కృషి చేస్తుందని వారు అన్నారు. ఏఎల్పి కార్మికులకు 150 మందికి సర్ఫేస్ లో జనరల్ మజ్దూర్ లు గా ఇప్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ను జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేయించడం జరిగిందని వారు తెలిపారు. ఏఐటియుసి కార్మికుల కు చేస్తున్న సేవలను గుర్తించి ఏ.ఎల్.పి కి చెందిన వివిధ యూనియన్ ల నాయకులు కార్యకర్తలు ఏఐటియుసి లో చేరారని వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగిందని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు జూపాక రాంచందర్, ఎం.ఆర్.సి రెడ్డి, నర్సింగరావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### ట్రస్టు ఛైర్మన్ ట్రస్టు ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి** తలకొండపల్లి మండల పడకల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బురిగళ్ళ పెంటయ్య పెంటమ్మ నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో పునర్నిర్మాణం కోసం స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి మాజీ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంటనే స్పందించి పడకల్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా ఇంటి నిర్మాణం కొరకు 30 బస్తాల సిమెంటు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో,ఉప్పల వెంకటేష్ యువ సైన్యం వ్యవస్థాపకులు చెవిటి విజయ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండగల చందు, బురిగల్ల వెంకటేష్, శివగళ్ల ఆంజనేయులు, శివగళ్ళ రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రావడం పట్ల హర్షం

**ఎంపీ మల్లు రవికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** విద్యావంతుడు భవిష్యత్ తరాల బాటసారి తన ప్రాంత బిడ్డల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసే ప్రజానాయకుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 200వందల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను తనసొంత మండలమైన తలకొండపల్లి ప్రాంతానికి తేవడం ఎంతో గర్వించదగ్గ విషయం అంటూ తలకొండపల్లి మండల అభివృద్ధికి ఇదొక మైళ్ళు రాయిగా చెప్పుకోవడం జరుగుతుంద ని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లమల్ల పులి బిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి అణగారిన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పిల్లల భవిష్యత్తుకై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పి ఒకకుటుంబ వాతావరణలో ఎలాంటి కులమత బేధాలు లేకుండా అందరికీ ఒకేదగ్గర విద్యను అందించడం సమా సమాజ నిర్మాణా మానవతస్ఫూర్తికి ఇదొక్క నిదర్శనం. ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా విచ్చేసి తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ను శంకుస్థాపన చేసిన శు భ సందర్భంగా ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటాం


### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఐదు రోజుల క్రితం లకుమల్ల దుర్గమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని స్థానిక నాయకుల ద్వారా కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సాహాయం అందించడం జరిగింది.అనంతరం కల్వకోలు కవిత అనారోగ్యంతో చనిపోవడం జరిగింది విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 3000 మరియు గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ 1000 ఆర్థిక సాహాయం అందించారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్, నాయకులు ఏ రవీందర్ గౌడ్,వద్దే రాజు లకుమల్ల మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, కే మల్లేష్, కే శ్రీశైలం, ఎం.డి. అంజాత్, మిడత రమేష్ పులిజాల విష్ణు, పురం వేణు, కే జంగయ్య, ఎండి ముజ్జు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ పంపిణీ

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల పరిధిలోని దాదాపు 100 మంది రైతులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ట్రాన్స్ఫార్మర్స్ పంపిణీ కార్యక్రమం ఉదయం 10.30 నిమిషాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. కావున అన్ని మండలాల పార్టీ నాయకులు, రైతులు పత్రిక విలేకరులు హాజరు కాగలరు.

## ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లో నిర్లక్ష్యం వహించడం సరికాదు

**కుటుంబ ధృవీకరణ కోసం, షాదీముభారక్, కళ్యాణ లక్ష్మి పథకాల కోసం**
**దరఖాస్తు చేసుకుంటే విచారణ జరపడం లో ఆలస్యం చేస్తున్న రెవెన్యూ అధికారులు.**
**సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా ధృవీకరణ పత్రాలు ఇవ్వడం ఆలస్యం ఎందుకు జరుగుతోంది.**
**ఆర్జీ దారులకు ధృవీకరణ పత్రాలు తొందరగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.**
**సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్.**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** కుటుంబ అవసరాల కోసం వివిధ రకాల ధృవీకరణ పత్రాలు పొందడం కోసం ప్రజలు, విద్యార్థులు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే అధికారులు తొందరగా విచారణ జరిపి ఆర్జీ దారులకు సంబంధిత ధృవీకరణ పత్రాలు అందించాల్సి ఉండగా ఇవ్వకుండా, రామగుండం మండలం లోని రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యం జరుగుతుందని, వెంటనే సంబంధిత ధృవీకరణ పత్రాలు ఇచ్చే విధంగా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.మండలం లోని ప్రజలు, విద్యార్థులు తమ అవసరాల కోసం వివిధ రకాల ధృవీకరణ పత్రాలు పొందడం కోసం మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే అధికారులు తొందరగా విచారణ చేయకుండా నిర్లక్ష్యం వల్ల నెలల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అనేక ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. భూములను వారసత్వంగా, లేదా వివిధ ప్రభుత్వ పథకాలను పొందడం కోసం ఆర్జీ దారులు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు పొందడం కోసం సంబంధిత రెవెన్యూ అధికారులు విచారణ జరిపి ఇవ్వాల్సి ఉండగా, విచారణ చేపట్టడం లో ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లో ఆలస్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు.దీని వల్ల ఆర్జీ దారులు వివిధ ప్రభుత్వ పథకాలు పొందడం కోసం, భూములను వారసుల పేరు పై మార్చడం కోసం, ధృవీకరణ పత్రాలు అందక అనేక ఆర్జీ దారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా షాదీముభారక్, కళ్యాణ లక్ష్మి పథకాల కింద ఆర్జీ దారులు లబ్ది పొందేందుకు ఆలస్యం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు పొందడం కోసం విచారణ ను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఖని లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ 16వ జయంతి వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక గాంధీ నగర్ లోని టిఎన్టియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సినీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సినీ పరిశ్రమకు ఉమ్మడి రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.ఎన్టీఆర్ లేని లోటు తీర్చలేమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సల్ల రవీందర్,గుండబోయిన ఓదెలు,పెగడపల్లి రాజనర్సు,చిటికెల రాజలింగ్,కామెరా రాజబాబు సుందిళ్ళ స్వామి,వెంకటి పాల్గొన్నారు.

## మారు పేర్లు విజిలెన్స్ కేసులన్నిటిని వెంటనే పరిష్కరించాలి.

**జి ఎల్ బి కే ఎస్ - ఐ ఎఫ్ టి యురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల మారు పేర్లు విజిలెన్స్ కేసులన్నిటిని వెంటనే పరిష్కరించాలని జి ఎల్ బి కే ఎస్ - ఐ ఎఫ్ టి యురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ డిమాండ్ చేశారు.. ఈ మేరకు బుధవారం జి ఎల్ బి కే ఎస్ - ఐ ఎఫ్ టి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జి 3 జి ఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జనరల్ మేనేజర్ కి మెమోరండం ఇచ్చారు ఈ సందర్భంగా ఐ కృష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా విజిలెన్స్ వద్ద పెండింగ్లో ఉన్న మారు పేర్లు ఇతర విచారణ నిమిత్తం ఉన్న అన్ని కేసులను యాజమాన్యం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. దీనితో విసుకు చెందిన బాధితులంతా రోడ్ ఎక్కి సింగరేణి యజమాన్యం తమ సమస్యల్ని పరిష్కరించాలని గొంతు ఎత్తి అరిచిన కనుకరించక పోవడం వారి యెడల తీవ్రమైన వ్యతిరేకతతో ఉండడం వారి సమస్య పరిష్కరించకుండా అనేక చిక్కులు కల్పిస్తున్న సింగరేణి యాజమాన్యం వన్ టైం సెటిల్మెంట్ కింద చట్టబద్ధంగా ఉన్న జెన్యూన్ కేసుల్ని తక్షణమే పరిష్కరించాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బాధితులకు అండగా నిలుస్తాయని సింగరేణి యజమాన్యం అందుకు బాధ్యత వహించాల్సి హెచ్చరించారు సింగరేణి యాజమాన్యం యొక్క నిరంకుశ చర్యల్ని కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాలని విజిలెన్స్ పెండింగ్ కేసుల్లో బాధితులుగా ఉన్న డిపెండెంట్ పిల్లలందరికీ సంఘీభావం ప్రకటించి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, జి ఎల్ బి కే ఎస్ జి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ నరేష్,బి అశోక్, నాయకులు ఐ రాజేశం, తోట్ల రాయమల్లు తో పాటు ,సతీష్, రాజశేఖర్, శ్రావణ్, సుధాకర్, ఎం వెంకన్న, తిరుమల శ్రీనివాస్ ,రామెల్ల సందీప్, సంతోష్, హరీష్, కుమార్.తదితరులు పాల్గొన్నారు.

అగ్నిధార
http://www.agnidharanews.com
నిజాల నిప్పు కణిక

## మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**-అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలి..**

**-మునిసిపల్ కమీషనరుకు బిజెపి నేతల వినతి..**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు మెరుగుగైన వసతులు కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి మునిసిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్ కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం బిజెపి నేత పల్లె సదానందం మాట్లాడుతూ, మునిసిపల్ పరిధిలోని 36వార్డుల్లో పరిశుభ్రత కనుమరుగయ్యిందని, డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. రంగంపల్లి చీకురాయి రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి మునిసిపల్ శాఖ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని, సరిపడా నిధులు వెచ్చించడంలో సర్కారు పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న రెస్తారెంట్లు, బిర్యాని సెంటర్లు, మండి హౌజులు, కళ్యాని బిర్యాని, టీ, టిఫిన్ హెూటల్లపై చర్యలు తీసుకోవాలని సదానందం కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు పిట్ట భాస్కర్, జట్టి రాజు, సాయికృష్ణ, భూషనవేని శ్రీనివాస్, నరేష్, శివంగారి సతీష్, రాజేశం, అక్కెపల్లి క్రాంతి కుమార్, ఎం డి ఫహీం, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, మంథని కృష్ణ, అభి, రామగిరి అఖిల్, రెవెల్లి సందీప్, వెంకటేష్, సోడా బాబు, చాతరాజు రమేష్, మేరుగు రమేష్, కొమిరిశెట్టి రమేష్, మిట్టపల్లి వెంకటేషం, నూనేటి సంపత్, బండ కరుణాకర్, సుధాకర్, కుక్క అంజి తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల శాంతమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బి ఆర్ ఎస్ మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అలాగే ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ 2000 ఇచ్చి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, తిరుపతయ్య, తిరుమణి యాదయ్య గౌడ్, మీసాల మధు, మీసాల మహేష్ పసుల మల్లేష్, మీసాల మహేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య, పెంటయ్య, మీసాల మహేష్, రమేష్, మల్లయ్య, నర్సింహా మల్లేష్, నర్సింహా మీసాల నర్సింహా నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం.**

**ఉద్యమకారులు జీవితాలను త్యాగం చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది.**





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక నందన గార్డెన్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తమ జీవితాలను తాగం చేసిన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గుండేటి ఐలయ్యతో పాటు పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ రాక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తమ జీవితాలను త్యాగం చేశామని ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని తమ ఊపిరిగా బతకామని, కెసిఆర్ నాయకత్వంలో తమ బతుకులు మారుతాయి అనుకుంటే ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఉద్యమకారులమంతా కాంగ్రెస్ వెంట ఉన్నామని పార్టీ గెలుపు కృషి చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ఆదుకోవాలని జూన్ రెండున స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని కోరారు. ఏడు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్రంలో ఉద్యమకారులంతా ఐక్యతతో ముందుకు సాగుతున్నామని భవిష్యత్తులో కూడా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి శాసనసభలు చింతకుంట విజయ రమణారావు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ,ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారులు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు అన్నారు. పార్టీలో ప్రభుత్వ పథకాలలో ఉద్యమ కారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని కోరారు. సభకు హాజరైన 300 మంది ఉద్యమకారులకు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గోపగని సారయ్య గౌడ్ నల్ల మనోహర్ రెడ్డి ,నూనె రాజేశం జ్యోతి చంద్రకళ ,సురేందర్ రెడ్డి భాస్కర్ సదాశివ రాజీ రెడ్డి రాజు కృష్ణ సదయ్య తదితరులు పాల్గొన్నారు...

## సమాజ సేవలో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ**

**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సమాజ సేవలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. బుధవారం కడ్తాల మండలం ముద్విన్ గ్రామంలో తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని వెంకటేష్ అభిమాని మాజీ వార్డు సభ్యులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్, మహేష్, శ్రీశైలం, కృష్ణయ్య, రాములు, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు సునిత, హంసమ్మ, కిష్టమ్మ ఆశ వర్కర్లు శ్యామలమ్మ, జ్యోతి, పద్మ మరియు మహిళా తల్లులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ తహసిల్దార్ గా విద్యాసాగర్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**మండల తహసీల్దార్ గా విద్యాసాగర్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ తిరుపతయ్య బదిలీ పై నారాయణపేట జిల్లాకు వెళ్లగా రాజాపూర్ లో పనిచేసిన విద్యాసాగర్ రెడ్డి మహమ్మదాబాద్ కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ ను పలు పార్టీల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు భూసమస్యలు తీరుస్తాననిప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

## సింగరేణి ఎన్.సి. డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్..



**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం మే 28** మందమర్రి ఏరియా సి ఈ ఆర్ క్లబ్ లో.. సింగరేణి ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి,శ్రీరాంపూర్ ఏరియాలకు 97 క్వాటర్స్ ప్రకటించగా..77 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా సీనియార్టీ ప్రకారం 21 మంది ఎన్ సి డబ్ల్యూ ఏ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులకు పారదర్శకంగా క్వాటర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో..ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం రవీందర్,ఐ ఈ డి, డీజీఎంరాజన్న,డివై పీఎం మైత్రే బంధు,రాజలింగు (ఓఎస్)పాల్గొన్నారు.

## జి.ఎం కార్యాలయాన్ని సందర్శించిన, కార్పొరేట్ ఎస్సీ రోస్టర్ కమిటీ సభ్యులు..





**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం మే 28** 28.మే.2025 మందమర్రి ఏరియాలో. కార్పొరేట్ ఎస్సీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు మందమర్రి ఏరియా కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, జనరల్ మేనేజర్ చీఫ్ లైసెన్ ఆఫీసర్ ఫర్ ఎస్సీ ఎస్ కార్పొరేట్ దుర్గం రామ్ చందర్ గారిని పూల బోకెను అందించి శాలువతో ఘనంగా సత్కరించారు.జనరల్ మేనేజర్ చీఫ్ లైసెన్ ఆఫీసర్ ఫర్ ఎస్ సి సి కార్పొరేట్ దుర్గం రామచందర్, ఎస్ సి రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు పదోన్నతుల ఎస్ సి రోస్టర్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మందమరి ఏరియా జి.ఎం జి.దేవేందర్ తో కమిటీ సభ్యులు పలు అంశాల పై చర్చించారు.ఈ సందర్భంగా జి.ఎం చీప్ లైసన్ ఆఫీసర్ ఫర్ ఎస్ సి సి కార్పొరేట్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ అన్ని పదోన్నతులు రోస్టర్ ప్రకారమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో..పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,ఏరియా డివైపిఎం లైసెన్ ఆఫీసర్ మైత్రేయ బందు, మెడికల్ సూపరిండెంట్( ప్రెసిడెంట్) డాక్టర్ ఈ. రాజేశ్వర్, సి ఓ పి వైస్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వరరావు, సీసీ జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కానుకుల తిరుపతి, డివై పిఎం సత్య బోస్, మందమరి ఏరియా కమిటీ సభ్యులు, ఓ.ఎస్ రాజలింగు పాల్గొన్నారు.

## ఈ నెల 30న జూలపల్లిలో పౌరహక్కుల దినోత్సవం..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఈ నెల 30 న పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల జాతుల పై అంటరానితనం, దేవాలయంలోనికి ప్రవేశం, హెూటల్లో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ కొళాయిల వద్ద అస్పృశ్యత వంటివి నిర్మూలన చేయడం కోసం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకుడు భరత్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో ఇండియన్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కనీ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ,శుభాకాంక్షలు తెలిపిన వెల్దండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టభరత్ గౌడ్,

## మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,**

**సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెంకట్రావుపేట గ్రామంలో తాటి కోల్ సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ,శతాబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సత్యనారాయణ ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు మరియు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాము తలకొండపల్లి మాజీ ఉపసర్పంచ్ కంఠం సురేందర్, గ్రామ పెద్దలు కంఠం లక్ష్మయ్య ముక్తాల ఈదన్న ఇమిడి రాములు. రాష్ట్ర సేవాదళ్ నాయకులు కానుగుల దశరథం కంఠం సుధాకర్ కంఠం శేఖర్ బండ శ్రీశైలం తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు వేడుకలు వైభవంగా నిర్వహించాలి

**సింగరేణి ఆర్జీ1 జియం లలిత్ కుమార్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆర్జీ1 జియం లలిత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.బుధవారం స్థానిక జీఎం కార్యలయం లో అధికారులతో జీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.అన్ని గనులు,డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,పలు సాంస్కృతిక కార్యాక్రమాలు,వివిధ రకాల రుచికరమైన స్టాళ్ళను ఏర్పాటు చేస్తున్నామని సాయంత్రం 5గంటల 30 నిముషాల నుండి కార్యక్రమం ప్రారంభంకానున్నట్లు ఉద్యోగులు సూపర్ వైజర్లు,యూనియన్ ప్రతినిధులు అధికారులు,వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఉదయం జీఎం కార్యలయం లో పతాక ఆవిష్కరణ,జిఎం కార్యాలయం నుండి తెలంగాణా రన్,జూన్ 2 న అన్ని గనులు,విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని,గనులను,కార్యాలయాలను మామిడి తోరణాలతో కొబ్బరి,అరటి ఆకులు,రంగు రంగుల కాగితాలతో అలంకరించాలన్నారు. ఇందుకోసం సంబందించిన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందిగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,ఏజీఎం ఐఈడి ఆంజనేయులు,ఏజీఎం ఎక్స్ ప్లోరేషన్ శివనారాయణ,ఏజెంట్లు చిలక శ్రీనివాస్,రమేష్,ఎన్విరాన్ మెంట్ ఆంజనేయ ప్రసాద్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్,డిజియం సివిల్ వరప్రసాద్ ధన లక్ష్మి బాయి,డిజియం ఫారెస్ట్ కర్ణ,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఐటి మేనేజర్ రాజేష్,మేనేజర్లు డినిల్ కుమార్,రమేష్ కుమార్,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్,హనుమంత రావు పాల్గొన్నారు.

# న్యాయవాదుల హక్కుల కోసం కృషి

## ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్

## ములుగు న్యాయవాదులతో ఐ ఎల్ పి ఎ సమాలోచన

## ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా కమిటి ఏకగ్రీవ ఎన్నిక

**అగ్నిధారన్యూస్ ములుగు** నిత్యం ప్రజల హక్కులు, న్యాయం కోసం పని చేస్తున్న న్యాయవాదులకు న్యాయం జరగడం లేదని, నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వస్తున్న న్యాయవాదుల అభివృద్ధి కోసం, న్యాయవాదుల హక్కుల కోసం ఐ ఎల్ పి ఎ కృషి చేస్తుందని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులతో ఐ ఎల్ పి ఎ జరిపిన సమాలోచన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయవాద వృత్తిలోకి నానాటికి పెరుగుతున్న న్యాయవాదులకు వృత్తి మెలకువలు అవసరమని, చాలా రంగాల్లో ఉద్యోగులు, వృత్తిదారులకు శిక్షణ ఇవ్వడానికి శిక్షణా కేంద్రాలలో వారి వృత్తి నైపుణ్యాలను పెంచుతారని, జ్యుడీషియరీ లో కూడా న్యాయమూర్తులకు, ఉద్యోగులకు శిక్షణ ఇస్తారని, న్యాయవాదులకు శిక్షణ ఇచ్చే కేంద్రాలు మాత్రం భారత దేశంలో లేవని అన్నారు. శిక్షణ లేకపోవడం వల్ల నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన వారికి ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గమనించిన ఐ ఎల్ పి ఎ గత ఐదు సంవత్సరాలుగా పూలే, అంబేద్కర్ భావజాలంతో న్యాయవాదులకు నిరంతర శిక్షణ ఇచ్చి ఎంతో మంది న్యాయవాదులను వృత్తిలో ప్రావీణ్యులను చేసిందని, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి సైతం నిరంతర తరగతులు నిర్వహించి ప్రయోజకులను చేసిందని ఆయన తెలిపారు. ప్రజలకు న్యాయం కోసం నిరంతరం పనిచేస్తున్న న్యాయవాదులకు రక్షణ చట్టం, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై ఐ ఎల్ పి ఎ నిక్కచ్చిగా పోరాటం చేస్తుందని తెలిపారు. జ్యుడిషియరీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కోసం కూడా పోరాటం చేస్తామని, న్యాయవాద శిక్షణ కోసం అకాడమీ నిర్మాణం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా అధ్యక్షులు కొండి రవీందర్, ఐ ఎల్ పి ఎ బార్ అధ్యక్షులు సూర్యనారాయణ లు మాట్లాడుతూ న్యాయవాదుల అభివృద్ధి, హక్కుల కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న కృషి చాలా గొప్పదని నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో ఐ ఎల్ పి ఎ కార్యకలాపాలను విస్తరించి సామాజిక చైతన్యంలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కూనూరు రంజిత్ గౌడ్ ఎగ్గడి సుందర్ రామ్, మేకల మహేందర్, కన్నోజు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా కమిటీ

ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా అధ్యక్షులుగా కొండి రవీందర్, ఉపాధ్యక్షులుగా మేకల అశోక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రంగోజు భిక్షపతి, కోశాధికారిగా రంగోజు సూర్యం, సహాయ కార్యదర్శులుగా ఒరుగంటి రాజేందర్, మేకల మానస, కార్యనిర్వాహక సభ్యులుగా బి.ప్రతాప్, ఎస్ చిరంజీవి, జి శ్రావ్య, సి హెచ్ కావ్య, డి సంజీవలను ఎన్నుకున్నారు.

### ములుగు బార్ కమిటి

ఐ ఎల్ పి ఎ ములుగు బార్ కమిటి అధ్యక్షులుగా బొల్లి సారంగపాణి, ప్రధానకార్యదర్శిగా బానోత్ స్వామిదాస్, ఉపాధ్యక్షులుగా కన్నోజు సునీల్ కుమార్, కోశాధికారిగా మహ్మద్ మన్సూర్ అలీ, సంయుక్త కార్యదర్శులుగా ప్రణయ్ ప్రసాద్, చిల్వాక కావ్య, కార్యనిర్వాహక కమిటి సభ్యులుగా ఏలూరు రవిప్రసాద్ రెడ్డి, పాండవుల అర్చన, మంద విజయ్ కుమార్, బూలుగు చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు కమిటీలకు గౌరవ అధ్యక్షులుగా ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రవర్తుల వేణుగోపాల్ చారిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఐ ఎల్ పి ఎ కమిటీకి రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అభినందనలు తెలిపారు.

# హెచ్ సీఏ వేధింపులు నిజమే

**హైదరాబాద్ :** ఆ మధ్య హైదరాబాద్ వేదికగా ఐపీఎల్ మ్యాచ్లు జరిగినప్పుడు.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సన్ రైజర్స్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేసిందని వార్తలు వచ్చాయి. దీనిపై సన్ రైజర్స్ యాజమాన్యం చేసిన ఒక మెయిల్ కూడా కలకలం సృష్టించింది. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో.. ఆయన వెంటనే విజిలెన్స్ బృందాన్ని రంగంలోకి దింపారు. తక్షణమే తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. ఎప్పుడైతే విజిలెన్స్ బృందం రంగంలోకి దిగిందో.. అప్పుడే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కాళ్ళ బేరానికి వచ్చింది. ఇబ్బందులు పెట్టబోమని.. వేధింపులకు పాల్పడమని సంకేతాలు ఇచ్చింది. దీంతో విజిలెన్స్ విభాగం సైలెంట్ అయిపోయింది. అయితే ఈ విషయాన్ని అంత తేలిగ్గా వదిలిపెట్టనని ముఖ్యమంత్రి అప్పుడే సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే విజిలెన్స్ బృందాన్ని రహస్యంగా రంగంలోకి దింపారు. స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడంతో విజిలెన్స్ అధికారులు లోతుగా విచారణ సాగించడంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇబ్బందులకు పాల్పడిందని.. వేధింపులకు గురి చేసిందని.. అదనపు టికెట్ల కోసం సన్ రైజర్స్ యాజమాన్యానికి చుక్కలు చూపించిందని తేలింది. ఈ వ్యవహారంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్రావు, కార్యదర్శి ఒత్తిడి చేశారని విజిలెన్స్ ఎంక్వయిరీలో తేలింది. ఇక దీనికి సంబంధించిన ప్రైమరీ రిపోర్టును ప్రభుత్వానికి అధికారులు సబ్మిట్ చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వానికి సూచించారు. ఈ సీజన్లో ఐపిఎల్ మొదలైన తర్వాత.. ఉప్పల్ వేదికగా జరిగే మ్యాచ్ల విషయంలో తమకు ఎక్స్ ట్రా టికెట్లు ఇవ్వాలని.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్రావు ఇబ్బందికి గురి చేస్తున్నాడని హైదరాబాద్ యాజమాన్యం ఒక లేఖ రాసింది.. ఇలానే తమన్న బెదిస్తే హైదరాబాద్ వదిలిపెట్టి వెళ్ళిపోతామని స్పష్టం చేసింది. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టిదాకా వెళ్లడంతో ఆయన విజిలెన్స్ విభాగాన్ని రంగంలోకి దింపారు. ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడంతో విజిలెన్స్ అధికారులు లోతుగా దర్యాప్తు చేశారు. నిబంధనల ప్రకారం 10 శాతం టికెట్ల కంటే.. అదనంగా మరో పది శాతం టికెట్లు కావాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఒత్తిడికి గురి చేసిందని విజిలెన్స్ ఎంక్వయిరీలో తేలింది..



అయితే 10% టికెట్లు ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్రావు కొడితే హైదరాబాద్ యాజమాన్యం ఓకే చెప్పింది. అయితే వాటికి అదనంగా మరోపరిచారని టికెట్లు ఓపెన్ మార్కెట్లో ఇవ్వాలని జగన్మో హన్రావు హైదరాబాద్ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చారు.. దీనికి సన్ రైజెస్ ఒప్పుకోలేదు.. ఇక కాంప్లిమెంటరీ బాక్స్ టికెట్ల విషయంలోనూ తనకు వచ్చే వాటా ఇవ్వలేదని జగన్మోహన్రావు కక్ష సాధింపు పాల్పడ్డారు. హైదరాబాద్ ? తలపడుతున్నప్పుడు విఐపి బాక్సులకు తాళం వేశారు. దీంతో హైదరాబాద్ యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కి లేఖ రాసింది. ఆ లేఖ బయటికి లీక్ కావడంతో ఒకసారి ఆ విషయం బయటకు వచ్చింది.. అయితే విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుండగానే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ హైదరాబాద్ పరస్పరం చర్చించుకున్నాయి. సమస్యను పరిష్కరించుకున్నా యి. అయితే విజిలెన్స్ ఎంక్వయిరీ పూర్తి కావడంతో మరో సారి ఈ విషయం సంచలనంగా మారింది. జగన్మోహన్రావు గత ప్రభుత్వ పెద్దలకు అత్యంత దగ్గర వ్యక్తి. పైగా అప్పట్లోనే అతడు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నియమితుడయ్యాడు. అతని వ్యవహార శైలి పై మొదటి నుంచి కూడా రేవంత్ రెడ్డి ఆగ్రహం గానే ఉన్నారు. ఇప్పుడు విజిలెన్స్ నివేదిక నేపథ్యంలో జగన్మోహన్ రావు పై రేవంత్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని వార్తలు వినిపిస్తున్నాయి.

# దొంగతనాలను అరికట్టి ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** మణుగూరులో వరుస దొంగతనాలతో కార్మికులు,ప్రజలు హడలెత్తిపోతున్నారని వెంటనే పోలీస్ శాఖ సమర్థత చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ప్రజలకు, కార్మికులకు, కార్మిక వార్డులకు భరోసా కల్పించాలని కోరుతూ, సామాజిక కార్యకర్త బుధవారం జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ కి వినతిపత్రం అందజేసినట్లు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. పివి కాలనీలో సుమారు ఏడు క్వార్టర్లలో దొంగలు హల్ చల్ చేశారనీ,బంగారం వెండి ఆభరణాలతో పాటు నగదు లక్ష్యంగా దొంగలు చోరీలకు పాల్పడ్డారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని పోలీసు శాఖ చోరీ జరిగిన క్వార్టర్లను క్లూస్ టీం తో సందర్శించి ఆధారాలను సేకరించడంతోపాటు బాధితులకు కూడా ధైర్యం చెప్పాలని కోరారు. అలాగే విలువైన వస్తువులు కోల్పోయిన కార్మికులకు న్యాయం చేయాలన్నారు. చోరీకి సొత్తు రికవరీచేసి బాధితులకు న్యాయం చేసే విధంగా యాజమాన్యం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చూడాలనీ, సంతతో పాటు ఇతర ప్రధాన సెంటర్ లలో సీసీ కెమెరాలు విస్తృత పరిచి, పటిష్టమైన ఫెన్సింగ్ నిర్మించి, కార్మిక వాడలను సందర్శించే వారికీ సింగరేణి సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నిఘా ఏర్పాటు చేయాలనీ, సింగరేణి సెక్యూరిటీ విభాగం సమన్వయంతో కాలనీలో పెట్రోలింగ్ నిర్వహించాలనీ , పివి కాలనీలోని పోలీస్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరించాలనీ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలని బాబురావు ఎస్పీకి వినతి చేశారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్,దేవయ్య, మాజీ కో ఆప్షన్ రుక్మొద్దీన్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,జంపుల కృష్ణయ్య, నరసింహ, పేర కృష్ణయ్య, పరశురాములు, శ్రీకాంత్, జగదీష్,హెల్త్ డిపార్ట్మెంట్,అంగన్వాడి టీచర్,ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ నందు ప్రతిభ చాటిన హసితశ్రీని సన్మానించిన మాజీ మంత్రి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** కె.డి.ఆర్(32వార్డ్)కు చెందిన వరప్రసాద్ గుప్తా కుమార్తె హసితశ్రీ ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ ఎం.పి.సి గ్రూప్ నందు 470 మార్కులకుగాను 466 సాధించారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగామాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారి(టీ కొట్టు)కూతురు పట్టుదలతో చదివి అగ్రర్యాంక్ సాధించడం అభినందనీయం అని ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. హసితశ్రీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఐ. ఐ.టి ప్రిపరేషన్ కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,పెండెం.కురుమూర్తి యాదవ్,మాణిక్యం,నాగన్న యాదవ్, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి వరకు అవినీతి మచ్చలేని నాయకునిగా సేవలందించిన జువ్వాడి

**కరీంనగర్ :** మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్థంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తా వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాసి రెడ్డి పాటు పలువురు నాయకులు హాజరై జువ్వాడి చొక్కా రావు చిత్రపటానికి పూలమాలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కా రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కర్ర రాజశేఖర్, ముల్కల ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు హాజరై చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ.. నీతికి, నిజాయితీకి నిలువుటద్దంలా, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూడుసార్లు ఎంపీగా, నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక మంత్రి పదవులు చేపట్టి అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన జువ్వాడి చొక్కా రావు వారి జీవితంలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన చేసి రాజకీయాలకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. వారు చూపిన బాటలో నడవడం, వారి ఆశయాల సాధన కోసం, వారు కన్న కలలను సాకారం చేయడం కోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మేమంతా అంకితభావంతో పనిచేస్తామని, చివరి వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన ఆ మహనీయున్ని కరీంనగర్ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి, వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం, నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రాచర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమలో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం చిట్టిగిద్ద గ్రామానికి చెందిన సందీప్ (23) ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని ఆత్మహత్య చేసుకున్నాడు.మూడు సంవత్సరాలుగా ప్రేమించిన అమ్మాయి నువ్వు నాకు వద్దు చనిపో అని చెప్పడంతో మనస్తాపానికి గురై నిన్న సాయంత్రం పోలంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అమ్మాయి టార్చర్ భరించలేకనే నా కొడుకు చనిపోయాడని కన్నీళ్లు పెట్టుకున్నారు మృతుని తల్లి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు నవాబుపేట పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏసీబీ వలలో ముషీరాబాద్ ఆర్ఐ

**హైదరాబాద్ :** ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ సోదాలు జరిపింది. ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ మహేశ్, 1 లక్ష 30 వేలు లంచం డిమాండ్ చేసినట్లు గుర్తించింది. 25 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో తోపాటు మహేశ్ నివాసంలో సోదాలు చేస్తున్నారు. ఆర్ఐ మహేశ్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

## అందాల భామల వెనుక కథలు

**హైదరాబాద్ :** నిజంగా కొన్ని చెప్పుకోవాలి. కొన్నింటి గురించి ప్రధానంగా చర్చించాలి.. అలాంటిదే ఇది కూడా. మన సమాజం అందాల పోటీలు అంటే 36 - 24 - 36 కొలతలే అనుకుంటుంది. ర్యాంపు వాకులు.. రాత్రిపూట పార్టీలు.. ఆ తర్వాత జరిగే అసాంఘిక కార్యకలాపాలే అని భావించుకుంటుంది.

గురువారం 29 మే 2025
అగ్నిధార
http://www.agnidharanews.com



# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'మిరాయ్'..

'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి సూపర్ హీరోగా అలరించేందుకు సిద్ధమైపోయాడు. 'మిరాయ్' మూవీతో రాబోతున్నాడు. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. అలానే మూవీ కొత్త రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. తేజ సజ్జా హీరోగా నటిస్తున్న 'మిరాయ్'లో పవర్‌ఫుల్ విలన్‌గా మంచు మనోజ్ కనిపించబోతున్నాడు. టీజర్ అయితే బందోబస్తుగా ఉంది. ప్రభాస్ 'కల్కి' తరహాలో త్రేతా యుగం, కలియుగం మధ్య ఏదో లింక్ ఉన్నట్లు చూపించారు. విజువల్స్ మాత్రం టాప్ నాచ్ ఉన్నాయి. అలానే లొకేషన్స్ కూడా అదిరిపోయాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్?తో నిర్మించింది. తొలుత అనుకున్నట్లు ఆగస్టు 1న కాకుండా సెప్టెంబరు 5న ఏడు భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరి తేజ సజ్జా ఈసారి హిట్ కొడితే.. పాన్ ఇండియా వైడ్ హీరోగా సెటిలైపోవచ్చు. విలన్‌గా మనోజ్ కూడా అంచనాలు పెంచేలా కనిపించాడు. చివర్లో రాముడి ఎంట్రీ ఉందన్నట్లు చూపించి ఆసక్తి పెంచారనే చెప్పొచ్చు.

# కథ నచ్చడంతో నేనే నిర్మించా: రూపేష్



"ప్రస్తుతం మన సినిమాల్లో స్వచ్ఛమైన ప్రేమను చూపించడం లేదు. మా 'షష్టిపూర్తి' చిత్రంలో కుటుంబ అంశాలతో పాటు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాం. అలాగే అందమైన ప్రేమకథ కూడా ఉంది. ఇందులోని పాత్రల్ని చూస్తే తమని తాము చూసుకున్నట్టుగా ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు" అని హీరో%-%నిర్మాత రూపేష్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో, రూపేష్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్‌పై రూపేష్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ%-% "షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్‌గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకు పాత్ర కోసం నన్ను సంప్రదించారు. పవన్‌గారు చెప్పిన ఈ కథ బాగా నచ్చడంతో ఈ కథని రాజీ పడకుండా తీయాలనే ఆలోచనతో నేనే నిర్మించాను. ఔట్‌పుట్ చూసుకున్నాక... కథ విన్నప్పుడు కంటే రెండింతల సంతృప్తి కలిగింది. పవన్‌గారు అంత బాగా తెరకెక్కించారు. మా చిత్రానికి ఇళయరాజా, తోట తరణివంటి పెద్ద సాంకేతిక నిపుణులు పని చేయడంతో బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువైంది. అయితే ఆ ఖర్చు అంతా తెరపై కనిపిస్తుంది. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. నేను నటించిన తొలి చిత్రం '22'. అయితే ముందుగా 'షష్టిపూర్తి' విడుదలవుతోంది. '22'ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాం. నా తర్వాతి సినిమాలకు రెండు మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి" అని చెప్పారు.



# ఆ సినిమాకి వెళ్తే హీరో కార్తీని థియేటర్ నుండి బయటకు నెట్టేశారా!

సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తనదైన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్నాడు హీరో కార్తి. పరుత్తివీరన్ (2007) సినిమాతో నటుడిగా అడుగుపెట్టిన కార్తీ అంతకముందు మణిరత్నం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కార్తి సినిమాలకి తమిళంలోనే కాక తెలుగులోను మంచి క్రేజ్ ఉంది. ఆయన పలు తెలుగు సినిమాలలోను నటించి మెప్పించాడు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ పోతున్నారు కార్తి. ఇప్పుడు ఆయనకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. కార్తీకి చిన్నప్పటి నుండి సినిమాలు అంటే చాలా పిచ్చి. ఏ కొత్త సినిమా వచ్చిన వెంటనే చూడాల్సిందే. కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు 'రంగీలా' సినిమాని ఎన్నిసార్లు చూశానో లేక్కే లేదు అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇక ఆ సినిమాలోని తన్హా తన్హా పాటకు ఫిదా అయిపోయి తరుచూ థియేటర్‌కి వెళ్లి ఆ పాటని చూసేవాడట. ఒకసారి టిక్కెట్‌కి డబ్బులు లేకపోవడం వలన దొంగచాటుగా థియేటర్‌కి వెళ్ళాను. నా హడావిడి చూసి థియేటర్ సిబ్బంది టిక్కెట్ అడగడంతో నా దగ్గర లేదని చెప్పాను. దాంతో నన్ను బయటకి గెంటేశారు. అప్పుడు పంతానికి పోయి ఆ నెక్స్ షోకే టిక్కెట్ తీసుకుని మళ్లీ సినిమా చూశా అని తన చిన్ననాటి ఘటనను గుర్తుచేసుకున్నారు కార్తి. కేవలం సినిమా కోసమే కాదు, సంగీతంపై తనకున్న ఇష్టం అలా ఉండేదని కార్తి వెల్లడించారు. ఇక కాలేజీ చదివే రోజుల్లో టికెట్ లేకుండా వెళ్లిన కార్తి, ఇప్పుడు కోలీవుడ్?లో స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగున్నారు. 'ఆవారా' సినిమాతో అదరగొట్టిన కార్తి ఆ తర్వాత 'యుగానికి ఒక్కడు', 'ఊపిరి' 'శకుని', 'ఖాకీ', 'ఖైదీ' సినిమాలతో తనకంటూ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్నారు.

# కన్నప్ప నుంచి 'శ్రీకాళహస్తి' ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్. 'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు.



# ఆ సినిమా ఎందుకు చేశావ్ అని అడిగారు

బిగ్‌బాస్ 2వ సీజన్‌లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న నందిని రాయ్.. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ దళపతి విజయ్ 'వారసుడు' చేసి మాత్రం తప్పు చేశానని అంటోంది. అందుకు గల కారణాన్ని కూడా చెప్పుకొచ్చింది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈమె.. మిస్ ఆంధ్రప్రదేశ్‌గానూ నిలిచింది. ప్రస్తుతం అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. ఎక్కువగా బోల్డ్ రోల్స్ చేస్తూ ఫేమస్ అయింది. వారసుడు చిత్రంలో నటించడం గురించి మాట్లాడిన నందిని రాయ్.. 'విజయ్ సర్ 'వారసుడు'లో నాది చిన్న రోల్ కాదు. నెరేషన్ ఇచ్చినప్పుడు ప్రకాశ్ రాజ్ కూతురు పాత్ర, శ్రీకాంత్‌ని రెచ్చగొట్టి అతడి కుటుంబాన్ని విడదీయాలి. ఇదంతా షూటింగ్ కూడా చేశారు. కానీ ఎడిటింగ్‌లో సీన్లన్నీ తీసేశారు. మొత్తంగా చూస్తే మూవీలో 2 నిమిషాలు కూడా లేదు నా పాత్ర. రిలీజ్ తర్వాత ఎందుకు ఈ సినిమా చేశావ్ అనే ప్రశ్నలు వచ్చాయి. ఈ మూవీ చేసినందుకు మాత్రం బాధపడ్డాను. ఇదంతా నేను ఊహించలేదు. ఆ చిత్రం వల్ల నాపై నెగిటివ్ ఇంపాక్ట్ వచ్చింది. వారసుడు తరహా పాత్రలు మళ్లీ చేయను' అని చెప్పుకొచ్చింది. 2011లో '040' అనే తెలుగు సినిమాతో నందిని రాయ్ నటిగా మారింది. సుధీర్ బాబు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రంలో హీరోయిన్ రోల్ పడింది. కానీ పెద్దగా ఉపయోగపడలేదు. సిల్లీ ఫెలోస్, శివరంజని, సీఎస్ఐ సనాతన్, భాగ్ సాలే తదితర చిత్రాలైతే చేసింది గానీ గుర్తింపు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చింది. అలానే తన అనారోగ్య సమస్యల గురించి కూడా నందిని రాయ్ బయటపెట్టింది. గతంలో స్నేహితులతో కలిసి గోవా వెళ్లినప్పుడు బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్నా. నీటిలో ఒక గుడ్డ.. నా కాలికి పదేపదే తగులుతూ ఉంది. ఎన్నిసార్లు వదిలినా నా కాలికి చుట్టుకుంది. తీరా తీసి చూస్తే అందులో ఎవరికో చేతబడి చేసి రెండు బొమ్మలు, సూదులు గుచ్చి ఉన్నాయి. పువ్వులు, ఎవరిదో జుట్టు కూడా ఉంది. ఆ షాక్‌తో చాలా డిస్టర్బ్ అయ్యాను. మూడు రోజులు జ్వరంతో బాధపడ్డాను. దాని తర్వాత కొన్ని రోజులు అనారోగ్య సమస్యలు వేధించాయి. చావు మీద భయం వచ్చింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావడానికి దాదాపు రెండేళ్లు పట్టింది. అప్పుడు సినిమా ఆఫర్స్ వచ్చినా అనారోగ్యం వల్ల చేయలేకపోయాయను. ఆ మూవీస్ చేసుంటే నాకు సక్సెస్ వచ్చి ఉండేదేమో అని భావోద్వేగానికి గురైంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com